## అధ్యాయము 11

# చివరి తెగులు ప్రకటన: జ్యేష్ఠకుమారుల మరణము

ఇశ్రాయేలీయుల బానిసత్వము ముగింపు యొక్క ప్రారంభమును గూర్చి నిర్గమకాండము 11 చెప్తుంది. పదియవ మరియు చివరి తెగులు గురించి ముందుగా చెప్పడం, జ్యేష్ఠకుమారుల మరణం గురించి చెప్పబడింది.

ఐగుప్తుపై మరొక తెగులును తెచ్చుటకు ప్రణాళిక వేస్తున్నాడని అటు పిమ్మట ఫరో ఇశ్రాయేలీయులను వెళ్లనిస్తాడని ప్రకటించుటకు దేవుడు మోషేతో మాట్లాడెను (11:1). ఇశ్రాయేలీయులు విడిచి వెళ్లేముందు వారి పొరుగు వారి నుండి బహుమతులను అడుగమని ఆయన ఇశ్రాయేలీయులకు చెప్పెను (11:2). సాధారణంగా ఇశ్రాయేలీయులు మరియు ముఖ్యంగా మోషే, ఐగుప్తీయుల ద్వారా అత్యంతగా గౌరవించబడ్డారు (11:3).

వచనములు 4 నుండి 7 వరకు, సన్నివేశం ఫరో కోర్టుకు మళ్లుతుంది. ఇశ్రాయేలీయులను కాక, ఐగుప్తీయుల జ్యేష్ఠ కుమారులందరిని దేవుడు చంపుతాడని మోషే ఫరోకు చెప్పాడు. ఫలితంగా, ఆ దేశమును విడిచిపెట్టుటకు ఇశ్రాయేలీయులు తొందరపెట్టబడతారు. ఈ చివరి తెగులును గూర్చి ప్రకటించిన తరువాత, మోషే ఫరోను "అత్యాగ్రహముతో" విడచెను (11:8).

తెగులను గూర్చి మూడు ప్రతిపాదనలతో అధ్యాయము ముగుస్తుంది: మొదట, తెగుళ్లు వచ్చినను ఫరో వినడని దేవుడు మోషేతో చెప్పెను (11:9). రెండవదిగా, ఫరో హృదయ కాఠిన్యమును బట్టి తరచు వినుటకు ఫరో నిరాకరించెనని పాఠకులు గుర్తు చేయబడినారు (11:10).

### మోషేకు యెహోవా ప్రకటన (11:1-3)

**1మరియు యెహోవా మోషేతో ఇట్లనెను - ఫరో మీదికిని ఐగుప్తుమీదికిని ఇంకొక తెగులును రప్పించెదను. అతడు అటుతరువాత ఇక్కడనుండి మిమ్మును పోనిచ్చును. అతడు మిమ్మును పోనిచ్చునప్పుడు ఇక్కడనుండి మిమ్మును బొత్తిగా వెళ్లగొట్టును.**
**2కాబట్టి తన చెలికానియొద్ద ప్రతి పురుషుడును తన చెలికత్తెయొద్ద ప్రతి స్త్రీయును వెండి**

**నగలను బంగారు నగలను అడిగి తీసికొనుడని ప్రజలతో చెప్పుము. [3]యెహోవా ప్రజలయెడల ఐగుప్తీయులకు కటాక్షము కలుగజేసెను; అదిగాక ఐగుప్తుదేశములో మోషే అను మనుష్యుడు ఫరో సేవకుల దృష్టికిని ప్రజల దృష్టికిని మిక్కిలి గొప్పవాడాయెను.**

మునుపటి అధ్యాయం ముగింపు వెలుగులో, అనగా ఫరో మరియు మోషే ఒకరినొకరు మరలా చూసుకోరని ప్రకటించిన తరువాత (10:28, 29), అనేక వ్యాఖ్యానాలు 11:1-3ని కుండలీకరణంగా (parenthesis) అనువదించారు.[1] 10:24-29 మరియు 11:4-8లో ఫరోతో వివాదం గురించి నివేదించబడిన దానికి మునుపు, దేవుడు మోషేతో మాట్లాడి మరియు చివరి తెగులును ప్రకటించమని చెప్పాడు. వచనము 1 యొక్క మొదటి వరుస ఈ విధంగా అనువదించబడింది, "యెహోవా మోషేతో ఇట్లనెను" (NIV).[2] ఫరోతో ఈ సంభాషణ జరుగుతున్న సమయంలో, 11:1-3లో చెప్పబడిన సందేశమును, అనగా దేవునిచే మునుపు ఇవ్వబడిన సందేశమును మోషే జ్ఞాపకం చేసుకొన్నాడు, అని Umberto Cassuto సూచించాడు.[3]

ఈ కథనంలో ఈ సందర్భంలో అలాటి కుండలీకరణమును రచయిత ఎందుకు పెట్టినట్టు? మోషే 11:4-8లో చేసిన ప్రకటనను మోషే మునుపు కలిగిన దేవుని ప్రత్యక్షత వివరిస్తుంది. 11:1-3 లేకుండా, ఫరోకు అందించిన సమాచారం మోషే ఎక్కడ విన్నాడని, లేదా ఐగుప్తీయులపై వచ్చు ఆ చివరి తెగులును ప్రకటించుటలో, మోషే ఎందుకు ధైర్యంగా ఉన్నాడోనని, లేదా మోషే ప్రమాదకరంగా ఉన్నాడని ఫరో గ్రహించినప్పుడు అతనిని ఎందుకు చంపలేదని పాఠకుడు బహుశా ఆశ్చర్యపడతాడు. (ఇది యుక్తమైనది కాదు ఎందుకంటే "మోషే . . . అత్యంత గొరవించబడిన వ్యక్తి.")

అందుచేత, దేవుడు మరొక తెగులు పంపించడానికి ఇష్టపడుతున్నాడని పాఠకునికి తెలియపరచడానికి ముందు వచనములు 1 నుండి 3 ఉపోద్ఘాతంగా పనిచేస్తాయి. ఇశ్రాయేలీయులు వెళ్లుటకు ఫరో అనుమతించినప్పుడు, ఇశ్రాయేలీయులతో కూడా తీసుకువెళ్లుటకు ఐగుప్తీయులు బహుమతులను ఇస్తారు.

**వచనము 1.** మునుపటి ప్రకటనలో, **మరొక తెగులును రప్పించిన పిమ్మట ఫరో** ఇశ్రాయేలీయులు దేశమును విడచి వెళ్లనిస్తాడని **దేవుడు మోషేకు** తెలియజేసెను. **దేవుని ప్రజలను** వెళ్లనిచ్చుటకంటే ఐగుప్తీయులు (వారిని) **బొత్తిగా వెళ్లగొడతారు.** మరో మాటల్లో, ఇశ్రాయేలీయులను వదిలించుకోడానికి ఐగుప్తీయులు బలవంతంగా బయటకు నెట్టివేసారు (6:1; 12:31-36 చూడండి).

**వచనము 2.** ఇశ్రాయేలీయుల పొరుగు వారినుండి **వెండి నగలను బంగారు నగలను అడిగి తీసికొనుడని ప్రజలతో చెప్పుమని** దేవుడు మోషేకు చెప్పెను. ఆయన మోషేను ముందుగా పిలచినప్పుడు ఖచ్చితంగా ఆయన ఇదే చెప్పాడు (3:22). తరువాత నిర్గమకాండంలో, దేవుని ఆజ్ఞకు విధేయత చూపబడింది; ఇశ్రాయేలీయులు అడిగారు, మరియు ఐగుప్తీయులు ఇచ్చారు (12:35, 36). వెండి మరియు బంగారు నగలకు మినహా, ఇశ్రాయేలీయులు వస్త్రాలను కూడా అడిగారు (3:22; 12:35).

ఇశ్రాయేలీయులు ఐగుప్తీయుల నుండి ఈ బహుమతులను పొందుకొనుట ద్వారా నైతిక ప్రశ్నలు ఉత్పన్నమౌతుంది.[4] వారు (ఇశ్రాయేలీయులు) విడచి (ఐగుప్తును)

మరియు తిరిగి ఇవ్వలేమని తెలిసి కూడా ఐగుప్తీయుల నుండి ఆభరణాలను "అప్పుతీసుకోవడం" (KJV) ఇశ్రాయేలీయులు నైతికత ఉందా? హెబ్రీ పదమైన שָׁאַל (*sha'al*) "అప్పు తీసుకోవడం" అని అర్థమిచ్చినప్పటికీ (22:14 [13]), ఈ సందర్భంలో మాత్రం "అడగడం" అనేది ఉత్తమమైన అనువాదం (NASB; NKJV; NRSV; NIV). మరలా, నిర్గమకాండంలో తరువాత "ఐగుప్తీయులను దోచుకోనిరి" (12:36; 3:22 చూడండి) అని చెప్పినదాని దృష్టిలో అలాటి బహుమతులను అడగడం నైతికతో కాదో అని కొంతమంది ఆశ్చర్యపడొచ్చు. ఇశ్రాయేలీయులు తమ దీర్ఘకాల దాస్యంలో పొందుకోలేకపోయిన దానికి ఈ బహుమతులు కేవలం చెల్లింపుగా పరిగణించబడతాయి.

**వచనము 3.** తమ పొరుగువారైన ఇశ్రాయేలీయులకూ ఇచ్చుటకు **ఐగుప్తీయులు** ఎందుకు సిద్ధంగా ఉన్నారు? వారు వారిని వదిలించుకోవాలనుకున్నారు అనే సమాధానం కనిపిస్తుంది.[5] వారనుభవించిన తెగుళ్లు ఇశ్రాయేలీయుల వలన కలిగాయని తలంచారు, మరియు వారి సమస్యలకు మూలమైన వారిని తొలగించుటకు ఈ బహుమతులు ఒక చిన్న మూల్యమని భావించారు.

ఐగుప్తీయులు ఎందుకు ఆశ్చర్యంగా ఔదార్యంగా ఉన్నారో వాక్యభాగం స్పష్టం చేస్తుంది: **యెహోవా [తన] ప్రజలయెడల ఐగుప్తీయులకు కటాక్షము కలుగజేసెను.** ఇశ్రాయేలీయులు ఐగుప్తీయుల యొద్ద నుండి గౌరవమును సంపాదించుకోలేదు, కానీ వారు దేవుని బహుమానంగా పొందుకొన్నారు - ఈ సత్యం 12:36లో పునరావృతం చేయబడింది. వాస్తవంగా, ఆయనే "అక్కడ నుండి వారిని వెండి బంగారములతో రప్పించెను" (కీర్త. 105:37).

అంతే గాక, **ఐగుప్తు దేశములో మోషే అను మనుష్యుడు** ప్రతియొక్కరి **దృష్టికిని మిక్కిలి గొప్పవాడాయెను.** ఎందుకు? బహుశా కొంతమంది ఇంకను తను రాజగృహంలో పెరగడం జ్ఞాపకముంచుకొన్నారు. మరింతగా, ఆయన ఎందుకు గౌరవించబడ్డాడంటే ఐగుప్తును మోకాళ్లపైకి తెచ్చిన యెహోవా చేతిలోనున్న మానవ సాధనం కాబట్టి.

## ఫరోకు మోషే ప్రకటన (11:4-8)

**4మోషే ఫరోతో ఇట్లనెను - యెహోవా సెలవిచ్చినదేమనగా - మధ్యరాత్రి నేను ఐగుప్తుదేశములోనికి బయలు వెళ్లెదను. 5అప్పుడు సింహాసనము మీద కూర్చున్న ఫరో తొలిపిల్ల మొదలుకొని తిరగలి విసురుదాసి తొలిపిల్లవరకు ఐగుప్తుదేశమందలి తొలిపిల్లలందరును చచ్చెదరు; జంతువులలోను తొలిపిల్లలన్నియు చచ్చును. 6అప్పుడు ఐగుప్తుదేశమందంతట మహా ఘోష పుట్టును. అట్టి ఘోష అంతకుముందు పుట్టలేదు, అట్టిది ఇకమీదట పుట్టదు. 7యెహోవా ఐగుప్తీయులను ఇశ్రాయేలీయులను వేరుపరచునని మీకు తెలియబడునట్లు, మనుష్యులమీదగాని జంతువులమీదగాని ఇశ్రాయేలీయులలో ఎవరిమీదనైనను ఒక కుక్కయు తన నాలుక ఆడించదు. 8అప్పుడు నీ సేవకులైన వీరందరు నా యొద్దకు వచ్చి నాకు నమస్కారము చేసి - నీవును, నన్ను ఆశ్రయించియున్న యీ ప్రజలందరును బయలు వెళ్లుడని చెప్పుదురు. ఆ తరువాత**

**నేను వెళ్లుదుననెను. మోషే ఆలాగు చెప్పి ఫరో యొద్దనుండి అత్యాగ్రహముతో వెళ్లిపోయెను.**

ముందు చెప్పబడిన విధంగా, బహుశా ఈ వాక్యభాగము 10:24-29లో కనుగొనబడిన సన్నివేశమును కొనసాగిస్తుంది. మోషే, మునుపు చేసిన విధంగా, ఫరోతో మాట్లాడి రాబోయే చివరి తెగులును గూర్చి హెచ్చరించెను. అయితే, ఈ తెగులుకు ముందు ఇవ్వబడిన పరిచయం మిగిలిన తెగుళ్ల ముందు ఇవ్వబడిన హెచ్చరికలకు భిన్నంగా ఉంది, మరియు దీనిలో "అయితే నిబంధన" జతపరచబడలేదు; "నీవు ప్రజలను వెళ్లనియ్యకపోతే తెగులు వస్తుంది" అని అతడు చెప్పలేదు. కాని, రానున్న విపత్తును గూర్చి ముందుగానే ఖచ్చితముగా ప్రకటించాడు: ఇశ్రాయేలీయులు ఆ దేశమును విడిచిపెట్టవలసియుంది.

**వచనము 4.** "నీవన్నది సరి; నేనికను నీ ముఖము చూడను" అను మోషే చెప్పిన మాటచే అధ్యాయము 10 ముగిసింది (10:29)! ఆయన ఫరో సముఖమును విడువక ముందు, మోషే చివరి తెగులును గూర్చి చెప్పి, **యెహోవా సెలవిచ్చినదేమనగా** అని ప్రవక్తల ప్రకటించే మాటలను చెప్పెను. మరో మాటల్లో, ఆయన సందేశం ఇచ్చింది యెహోవా ఇచ్చిన సందేశమే.

తెగుళ్లను గూర్చి వివరించు కథనాలలో చాలా సందర్భాల్లో, మోషేకు దేవుని దర్శనం గురించి వివరించబడింది గాని వాస్తవానికి దేవుని వాక్యమును మోషే నమ్మకంగా రాజుకు అందజేసినను మోషే ఫరోకు ప్రసారం చేయుటను గూర్చి ప్రత్యేకంగా వివరించబడలేదు. ఈ సందర్భంలో, మోషేకు దేవుడిచ్చిన ఈ సందేశము యొక్క వాస్తవిక ప్రత్యక్షతను వివరించకుండా లేఖనము సందేశమును ఫరో ఎదుట చెప్పుటను చూపుతుంది. కథను చదువునప్పుడు పాఠకుడు "ఖాళీలను పూరించుకుంటాడని" రచయిత ఆశించాడు.

ఈ సమయంలో, దేవుడు పంపు తెగులును గూర్చి మోషే సమీక్షార్థంగా చూపాడు. అది ఎప్పుడు జరుగుతుంది మరియు దానికి ఎవరు బాధ్యులు అని చెప్తూ ప్రారంభించాడు: **మధ్యరాత్రి నేను [యెహోవా] ఐగుప్తుదేశములోనికి బయలు వెళ్లెదను.** J. Philip Hyatt దీనిని "స్పష్టమైన మానవరూప భాష"గా పేరు పెట్టాడు అనగా దేవుని పనులను మానవ భాషలో వివరించేది అని అర్థం (ఆది. 3:8; 11:5; 18:22; నిర్గమ. 7:17; 8:19 చూడండి).[6]

**వచనము 5.** తెగులులో ఏమి ఉంటుందో తరువాత మోషే విశదపరచాడు: **ఐగుప్తుదేశమందలి తొలిపిల్లలందరును చచ్చెదరు.** జ్యేష్ఠ కుమారులు మరణించడమన్న విషాదం మరింత భయకరమైన పరిస్థితిని తెచ్చింది. జ్యేష్ఠ కుమారులు కుటుంబంలో విలువైనవారిగా పరిగణించబడేవారు. జ్యేష్ఠ కుమారులు తమ తండ్రి బలము యొక్క ప్రథమ ఫలముగా చెప్పబడ్డారు (కీర్త. 78:51; 105:36). అతడు తన తండ్రి ఆస్తిలో "రెట్టింపు భాగమును" పొందేవారు (ద్వితీ. 21:17), మరియు అతడు కుటుంబ పేరును కొనసాగించువాడుగా భావించబడేవాడు. అయితే, ఐగుప్తు యొక్క జ్యేష్ఠ కుమారులను చంపడం దేవుడు చేసిన న్యాయమైన పనే ఎందుకంటే ఐగుప్తీయులు ఇశ్రాయేలీయుల

కుమారులను చంపి (1:22) దేవుని జ్యేష్ఠ పుత్రులను బాధపెట్టారు (4:23). జ్యేష్ఠ కుమారుల మరణము ఐగుప్తీయులపై కొలతకు - కొలతగల శిక్ష.[7]

ఎవరు ప్రభావితమైనారో కూడా మోషే గుర్తించెను: ఐగుప్తీయుల మొదటి సంతానమంతటిని తెగులు చంపివేసినది. సంపద, సామజిక స్థితి లేదా శక్తి ఆధారముగా దేవుడు వివక్షత చూపడు. ఐగుప్తులోని గొప్పవారిని, **తన సింహాసనము మీద కూర్చుండు ఫరోతో సహా** తెగులు ప్రభావితము చేసినది. ఫరో దేవుని వలె గౌరవింపబడినప్పటికీ, ఐగుప్తు రాకుమారుడైన - తన సొంత జ్యేష్ఠ కుమారుని రక్షించుటలో శక్తిలేనివాడాయెను.

తరువాత, తెగులు **తిరుగలి విసురుదాసి తొలిపిల్ల** వరకు వచ్చినది. దాని సమాంతర వాక్యభాగములో, తక్కువ అనునది "చెరసాలలోనున్న ఖైదీ" వలె వివరించబడినది (12:29). ఖైదీలకు లేదా బానిసకు తగిన తక్కువ ఉద్యోగము ఏమనగా ధాన్యము విసురుకొనుట (న్యాయాధి. 16:21; యెష. 47:2). "తిరుగలి రాళ్లు" అనునవి బసాల్ట్ నుండి చెక్కబడిన సాధారణముగా రెండు రాళ్లు ఉన్న "ఒక గట్టి నల్లని అగ్ని రాయి" అని Carl G. Rasmussen వివరించారు. తిరుగలి సాధారణముగా ఒక దీర్ఘ చతురస్రపు ఆకారములో మరియు 15 డిగ్రీల కొంచెము క్రిందకు వాలు వచ్చియుంటుంది, ఇది తక్కువ స్థిర రాయి, ఇది వెనుకకు వంగి యుంటుంది. ఈ రాయి మీద ధాన్యము ఉంచిన తరువాత, క్రిందదానికి వ్యతిరేకముగా పైన ఉన్న చిన్న రాతిని తీవ్రముగా అతడు త్రిప్పును. ఫలితముగా, ధాన్యము వాలుగా ఉండు క్రిందకు వెళ్లి మరియు ఒక కుప్పగా పడుతుంది.[8]

విధ్వంసకర తెగులు **పశువుల తొలిచూలులను** కూడా చంపుతుంది. "పశువులు," అను అర్థమునిచ్చు בְּהֵמָה (*b^ehemah*) అను పదము, ఆవులు మరియు ఎద్దుల కన్నా విశాలమైనది. ఈ హెబ్రీ పదము సాధారణముగా నిర్గమకాండములో "మృగము" అను అర్థమిచ్చి, చివరి తెగుళ్ల కథనములో ఈ విధముగా అనువదించబడినది (11:7; 12:12).

**వచనము 6.** జనములు ఎలా స్పందించునో మోషే అప్పుడు బహిర్గతము చేసెను: **ఐగుప్తు దేశమందంతట మహా ఘోష పుట్టును.** భయంకరమైన, బాధాకరమైన, జాలియుక్తమైన ఈ ఘోష ఐగుప్తు దేశములో ఇప్పటి వరకు విన్నవాటికంటే ఎక్కువ అని చెప్పవచ్చు (9:18, 24; 10:6, 14 చూడండి).

**వచనము 7.** ఎవరు ప్రభావితం చేయబడతారు మరియు వారు ఎలా స్పందిస్తారు అని చెప్పిన తరువాత, ఎవరు తప్పించాబడతారో మోషే చెప్పాడు. ఇశ్రాయేలీయులు ఈ తెగులు ద్వారా ప్రభావితం **యెహోవా ఐగుప్తీయులను ఇశ్రాయేలీయులను చేయబడరు తద్వారా వేరుపరచునని** వారికి తెలుస్తుంది (8:22, 23; 9:4 చూడండి).

**మనుష్యులమీద గాని లేదా జంతువులమీదగాని ఒక కుక్కయు తన నాలుక ఆడించదు** అని ఇశ్రాయేలీయులను గూర్చి మోషే చెప్పినప్పుడు, దేవుని యొక్క ప్రజలు ఎటువంటి ప్రమాదములో లేరని అతడు చెప్పుచున్నాడు.[9] మొరిగే (లేదా కర్కశమైన) కుక్క ముఖ్యముగా ప్రమాదకరమైనదికాదు, కానీ ఇశ్రాయేలీయులు ఆ చిన్న సమస్యతో కూడా పోరాడనవసరములేదు. "ఇశ్రాయేలీయులు గాయపడనివారిగా మరియు చెదరని

వారిగా ఉందురు. కేవలం ఒక కుక్క మొరుగుట కూడా ఇశ్రాయేలు గుడారములలోని శాంతికి భంగము కలిగించదుగాని, ఐగుప్తీయులలో ఏడ్పులు మరియు విలాపములతో వారి ప్రాంతము నిండియుంటుంది"[10] అని John I. Durham వివరించాడు. తొలి సంతానము యొక్క మరణము ఐగుప్తీయులకు దుఃఖము మరియు భయము పుట్టించినప్పటికీ, ఇశ్రాయేలు ప్రజలు దేనిని గూర్చి భయపడవలసిన పని లేదు.

హెబ్రీలో, "కుక్కయు తన నాలుక ఆడించదు" అను పదమునకు అక్షరార్థము "ఒక కుక్క తన నాలుకకు పదును పెట్టదు" (לֹא יֶחֱרַץ־כֶּלֶב לְשֹׁנוֹ, *lo'yech$^e$rats keleb l$^e$shono*). "తన నాలుకను పదును పెట్టుట" అను జాతీయము యొక్క నేపథ్యము మరియు అర్థము అస్పష్టంగా ఉంది, కానీ ఇది మరొక దగ్గర మానవులను సూచిస్తూ కనిపిస్తుంది (యెహో. 10:21). ఈ రెండు సందర్భాలలో "నాలుకకు పదును పెట్టకపోవుట" మౌనముగా ఉండుటను సూచిస్తుంది. ప్రస్తుత వాక్య భాగములో, "ఒక కుక్క తన నాలుకను ఆడించదు" అని KJV చెప్తుంది, అదేవిధంగా NRSV అది "కేక" వేయదు అని చెప్తుంది. Wilbur Fields అభిప్రాయము ప్రకారము 7వ వచనము యొక్క అర్థము "[దేవుని యొక్క] కాపుదల ఎటువంటిదంటే బయలుదేరుతున్న ఇశ్రాయేలీయుల సమూహాలు వద్ద మరియు వారి పశువుల వద్ద ఒక కుక్క కూడా అరువదు."[11]

**వచనము 8.** చివరిగా, మోషే ఈ తెగులు యొక్క ఫలితాన్ని ఫరోకు ప్రకటించాడు: **నీ సేవకులైన వీరందరు నాయొద్దకు వచ్చి నాకు నమస్కారము చేసెదరు.** ఫరో యొక్క అధికారులు, సాధారణముగా ప్రతి రోజు ఫరోకు తలవంచి ఒక మంచి సమయమును గడిపెదరు, అలాగున, తెగులు వచ్చినప్పుడు, మోషే వద్దకు వెళ్లి మరియు అతని ముందు తలవంచెదరు. ముఖ్యంగా ఫరో ప్రాతినిధ్యంలో, తెగుళ్ల యొక్క కథనము యెహోవా మరియు ఐగుప్తు దేవుళ్ల మధ్య పోటీకి సంబంధించినవిగా ఉన్నాయి. ఈ వాక్యభాగము యెహోవా యొక్క విజయాన్ని నిస్సందేహముగా అంచనా వేసింది. ఫరో యొక్క సన్నిహిత మద్దతుదారులు కూడా తలవంచి నమస్కరిస్తారు - ఫరోకు కాదు, కానీ యెహోవా రాయబారికి!

ఫరో యొక్క సేవకులు మోషేకు తలవంచి నమస్కారము చేసినప్పుడు, వారు ఇశ్రాయేలీయులను **బయటకి వెళ్లుడి** అని బ్రతిమాలుదురు. "బయటకు వెళ్లుట" అనునది ఈ వాక్యభాగములోని ముఖ్య విషయము. ఫరో మోషేతో "పొమ్ము" అని చెప్పెను (10:28). అప్పుడు దేవుడు ఐగుప్తు దేశాములోనికి "బయలు వెళ్లును" అని మోషే చెప్పెను (11:4). అటుతరువాత, ఫరో యొక్క సొంత సేవకులే ఇశ్రాయేలీయులను "బయలు వెళ్లమని" చెప్పెను (11:8). వారు అలా చేసునప్పుడు, తాను "బయటకు వెళ్లుదును" అని మోషే చెప్పి, మరియు తరువాత అతడు ఫరో యొద్దనుండి "బయటకు వెళ్ళెను" (11:8).[12]

ఫరో యొక్క ఆస్థానమును ఆకస్మికంగా, **అత్యాగ్రహముతో** వదలి వెళ్లుట ద్వారా 10:28లో ఫరో చూపిన కోపమునకు సరిపోలే విధముగా మోషే తన ప్రకటనకు క్రమమైన గుర్తు ఇచ్చాడు,. "కోపము" (אַף, *'ap*) అను పదమును "ముక్కు రంధ్రము" అని కూడా అనువదించవచ్చు. ఈ సంబంధిత అర్థాలు ఒక వ్యక్తి యొక్క కోపము కారణంగా

వస్తాయి, తన నాసికా రంధ్రములు జ్వలిస్తాయి.

## సారాంశ వాక్యము (11:9, 10)

**[9]అప్పుడు యెహోవా - ఐగుప్తు దేశములో నా మహాత్కార్యములు విస్తారమగునట్లు ఫరో మీ మాట వినడని మోషేతో చెప్పెను. [10]మోషే అహరోనులు ఫరో యెదుట ఈ మహాత్కార్యములను చేసిరి. అయినను యెహోవా ఫరో హృదయమును కఠినపరచగా అతడు తన దేశములో నుండి ఇశ్రాయేలీయులను పోనియ్యడాయెను.**

అతని కథనములోని ఈ సమయంలో, కథ మొదటిలో జరగబోయేదానిని గూర్చి కొంత సారంశమునిస్తూ ఈ కథ ఆరంభమైనట్లు మొదటి తొమ్మిది తెగుళ్లు యొక్క కథను పూర్తిచేయుటకు ఒక సమీక్ష ప్రకటన చేర్చబడింది (7:1-5; 3:18-22; 4:21-23 చూడండి).

**వచనము 9.** కొన్ని అనువాదములు ఈ వచనము 11:4-8లో తెలుపబడిన కథకు కొనసాగింపు కాదని స్పష్టముగా తెలుపుచున్నాయి (NIV; NLT; CEV; NCV). ఉదాహరణకు, "అప్పుడు యెహోవా ముందుగానే మోషేకు చెప్పెను," అని NLT చెప్తుంది, మొదటి నుండి తెగుళ్లకు సంబంధించి జరిగినదంతా యెహోవా అంచనా వేయడాన్ని సూచిస్తుంది.

**వచనము 10.** 9వ వచనములో యెహోవా ముందుగా చెప్పబడినది జరిగింది. **మోషే అహరోనులు ఫరో యెదుట ఈ మహత్కార్యములను చేసిరి.** "ఈ మహాత్కార్యములు" మొదటి తొమ్మిది తెగుళ్లు మాత్రమే కాదు, కానీ మోషే అహరోనులు ఫరో ఎదుట చెసినవన్నీ కలిపి (7:9-13). అయితే, ఆయన ముందుగానే ఎంచుకున్న మార్గమును అనుసరించునట్లు అతనిని ప్రోత్సహిస్తూ **యెహోవా ఫరో హృదయమును కఠినపరచెను.** ఫలితంగా ఐగుప్తును వదిలి ఇశ్రాయేలీయులు వెళ్లుటకు అనుమతించేందుకు ఫరో తిరస్కరించాడు. అయితే పదవ తెగులు కథకు ముగింపు భాగాన్ని మార్చింది.

కాబట్టి, 11వ అధ్యాయము ఒక మార్పుగా ఉంది. మొదటి తొమ్మిది తెగుళ్ల యొక్క కథనమును ముగిస్తూ మరియు చివరి మరియు అత్యంత ముఖ్యమైన తెగులు యొక్క కథనమును పరిచయం చేస్తుంది.

## అన్వయము

### "మిక్కిలి గొప్పవాడగుట" (11:3)

"యెహోవా ప్రజల యెడల ఐగుప్తీయులకు కటాక్షము కలుగజేసెను," మరియు "ఐగుప్తు దేశములో మోషే తనంతట తానే మిక్కిలి గొప్పవాడాయెను" (11:3). దేవుని శక్తిని కనుపరచిన మరియు దేవుడు తన ప్రజల యెడల కటాక్షమును చూపుట

అనునది సూచించిన తెగుళ్లుతో ఈ గొప్పతనమును బంధించవచ్చును. ఓడించబడిన దేశముచే జయిస్తున్న దేశము యొక్క ప్రజలను చూసియుండవచ్చు, ఇశ్రాయేలీయులు భయముతో లేదా గౌరవముతో చూడబడియుండవచ్చు. ఇప్పటికీ, వారు పొందుకొనియున్న గొప్పతనము ప్రారంభ సంఘము కూడా "ప్రజలందరి వలన దయపొందినవారు" అనుదానిని గుర్తుచేస్తుంది (అపో. 2:47). ఈ రోజు, సంఘము వెలుపల ఉన్నవారి యొక్క గౌరవమును పొందుకొనుటకు మనము అద్భుతముల మీద ఆధారపడలేము. మనము చేయగలిగినది ఏమనగా మనము సరైన మార్గములో జీవించుట (1 పేతురు 2:12; 3:15, 16). మనము కూడా చేస్తే, ఒక సమూహముగా, ఒకపేళ మనము కూడా సమాజము వలన "మిక్కిలి గౌరవించబడుదుము."

## కోపములో పక్షపాతము ఉండదు (11:5)

ఇశ్రాయేలీయులతో తప్పుగా వ్యవహరించినందుకు మరియు ఇశ్రాయేలీయుల పిల్లలను చంపినందుకు ఐగుప్తీయులను శిక్షించేందుకు, ఐగుప్తీయుల తొలిచూలు పిల్లలను చంపుట అను తెగులును దేవుడు పంపెను. వారి మీద కోపమును చూపుటలో, అతడు పక్షపాతమును చూపలేదు, ప్రతి తొలిచూలు పిల్లను చంపెను - రాజు యొక్క తొలిచూలు మొదలుకొని దాసి యొక్క తొలిచూలు వరకు. అదే విధముగా, తీర్పు దినమున, పక్షపాతము చూపకుండా దేవుడు శిక్షించును: పెద్దవారు మొదలుకొని చిన్నవారి వరకు ఆయనను తిరస్కరించిన వారందరూ తన సన్నిధిలో నుండి త్రోసివేయబడుదురు, వారు అతనిని అనుసరించకుండినట్లైతే ధనికులు మరియు అధిక ప్రఖ్యాతిగాంచిన వారు దేవునిచే పక్షపాతము చూపిబడి రక్షింపబడలేరు. అదేవిధంగా వారు పేద వారైనందున దేవుడు పేదవారిమీద జాలిచూపడు.

## "కుక్కయు తన నాలుక ఆడించదు" (11:7)

నిర్గమ. 11:7 చెప్పుచున్నది, "ఇశ్రాయేలీయులలో ఎవనిమీదైనను ఒక కుక్కయు తన నాలుక ఆడించదు." తొలిపిల్లలందరూ చనిపోవుట అను, పదియవ తెగులచే ఐగుప్తీయుల కుటుంబములన్నీ నశించుటకు సిద్ధముగా ఉన్నవి. మోషే చెప్పెను, "అప్పుడు ఐగుప్తు దేశమందంతట మహా ఘోష పుట్టును. అట్టి ఘోష అంతకుముందు పుట్టలేదు, అట్టిది ఇకమీదట పుట్టదు" (11:6). ఇదంతయు సంభవించుచున్నపుడు, ఇశ్రాయేలీయులు తప్పించబడిరి; కుక్క మొరుగుట వలన కూడా వారు భయపడనవసరము లేదు. 6 మరియు 7 వచనముల యొక్క ప్రత్యామ్నాయ అవగాహన REB ద్వారా సూచింపబడింది, ఏమని చెప్తుందంటే, "ఐగుప్తు దేశమందంతట మహా ఘోష పుట్టును . . . కానీ ఇశ్రాయేలుయందంతట మనుష్యుడు లేదా జంతువు నుండి కానీ కుక్క నుండి కానీ ఒక శబ్దము కూడా వినబడదు. అప్పుడు దేవుడు ఐగుప్తు మరియు ఇశ్రాయేలును పేరుపరచునని మీరు ఎరుగుదురు."

ముఖ్య విషయము సులువుగా ఉన్నది: "ఐగుప్తు మరియు ఇశ్రాయేలు మధ్య దేవుడు పేరుపరచును." ఇది కేవలము దేవుడు ఐగుప్తు మరియు ఇశ్రాయేలు మధ్య

వైవిధ్యత చూపుట అనునది పదియవ తెగులుతో సంబంధించి లేదు. తొలిపిల్లల మరణముతో పాటు అదనముగా (11:7; 12:13), ఇశ్రాయేలీయులు ఈగల గుంపు నుండి తప్పించుకొనిరి (8:21-23), పశువుల మీద తెగులు (9:4), వడగండ్ల తెగులు (9:26), మరియు చీకటి యొక్క తెగులు (10:23).

దేవుడు ఇశ్రాయేలీయులను తప్పించుట అనునది ఇశ్రాయేలు ప్రజలు దేవుని ప్రజలని, కాబట్టి వారు శక్తికలిగిన దేవుని కలిగియున్నందున, ఫరో వారిని విడిచిపెట్టుటకు అనుమతించాలని ఫరోకు రుజువైనది. వారిమీదనున్న దేవుని ప్రేమ మరియు కాపుదల కూడా ఇశ్రాయేలీయులకు కనుపరచినది. దేవుడు వారిని తప్పించాడు కాబట్టి, "కుక్కయు తన నాలుక ఆడించలేదు" అను వాస్తవమునుబట్టి వారు "ప్రత్యేకింపబడినవారుగా" భావించబడియుండవచ్చు. వాస్తవానికి, వారు ప్రత్యేకింపబడినవారే - అధికముగా ప్రత్యేకింపబడినవారు అందుకని "ఐగుప్తు ఇశ్రాయేలు మధ్య దేవుడు వ్యత్యాసపరచెను."

*దేవుడు తన ప్రజలకు మరియు ఇతరులకు మధ్య వ్యత్యాసమును చూపెను.* పాత నిబంధనలో ఇశ్రాయేలును మరియు ఇతరులను "వ్యత్యసపరచటం" కొనసాగించెను. వారు అయన ఆజ్ఞలను పాటించినట్లైతే ఇశ్రాయేలీయులకు ప్రత్యేక ఆశీర్వాదములు ఇచ్చెదనని ఆయన వాగ్దానము చేసెను (లేవీయ. 26; ద్వితీ. 27; 28). అరణ్యములో ఆహారమును మరియు నీటిని ఇస్తూ, ఇశ్రాయేలుకు జయమునిస్తూ (ఉదాహరణకు, కనాను ఆక్రమణలో), వారి శత్రువుల నుండి తన ప్రజలను కాపాడుటలో ఆ వాగ్దానములను దేవుడు నెరవేర్చెను (2 రాజులు 19:35-37 చూడండి).

ఏదేమైనా, ప్రజలు అనుభవించిన ప్రత్యేక ఆధిక్యతల నిమిత్తము ఇశ్రాయేలీయులు బాధ్యులని దేవుడు చెప్పెను; ఈ మహా అధిక్యతలు గొప్ప బాధ్యతలను తెచ్చెను. ప్రజలు ఆధిక్యతలయందు మహిమపరచబడి బాధ్యతాయుతముగా జీవించుటలో విఫలమయినట్లైతే (యిర్మీయా దినములో వలె [యిర్మీ. 7]), వారు శపింపబడేవారు. వాస్తవముగా, అదే జరిగినది. ఫలితముగా, ఉత్తర రాజ్యము (ఇశ్రాయేలు) మరియు దక్షిణ రాజ్యము (యూదా) నశింపబడినవి. అయితే, పాత నిబంధన కాలములో ఎవరైతే ఇశ్రాయేలును చూస్తారో సందేహము లేకుండా దేవుడు వ్యత్యాసపరచినట్లు చూడగలము: ఇశ్రాయేలు దేవునిచే ఎన్నుకొనబడిన దేశము.

*ఈ రోజు తన ప్రజలకు మరియు ఇతరులకు మధ్య దేవుడు వ్యత్యాసమును చూపుతున్నాడు.* వారు ఎలా రక్షింపబడినారో (అపొ. 10:34, 35), అనుదాని గూర్చి ఈ రోజు దేవుడు వ్యత్యాసపరచుటలేదు కానీ ఇతర విషయాలలో అయన చేసేనా? ప్రపంచమంతా ప్రవాసములో దు:ఖిస్తుండగా, మనమీద "కుక్కయు తన నాలుక ఆడించదు," అను దేవుని వాగ్దానమును క్రైస్తవులు కలిగియున్నారా? ఈ ప్రపంచములో ఇతరులు అనుభవించు హాని నుండి రక్షణను, దేవునిచే దీవించబడిన, నిర్మలమైన జీవితాలను క్రైస్తవులు అశించ గలుగుతున్నారా?

మేము దానిని కోరుకొంటున్నాము. దేవుని చిత్తమును జరిగించు వారికి పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలోని వాక్యభాగములు ఆరోగ్యమును మరియు సమృద్ధిని వాగ్దానము చేస్తున్నాయి. అవిశ్వాసులు అనుభవించునవి క్రైస్తవులు

అనుభవించరని కొందరు ఈ వాక్యాలను అనువదిస్తారు. కొంతమంది ప్రసంగీకులు "ఆరోగ్యము మరియు సంపద" అను సువార్తను ప్రకటిస్తూ, అటువంటి వాగ్దానములు చేస్తారు. ఏదేమైనా, మానవులకు సాధారణమైన కీడు మరియు వేదనల నుండి ఇప్పటి దేవుని ప్రజలు మినహాయింపు కాదని మన అనుభవము మనకు బోధిస్తున్నది. విశ్వాసులకు ఆరోగ్యము మరియు సంపదను గూర్చి పాత నిబంధనలో మరియు క్రొత్త నిబంధనలో ఖచ్చితమైన వాగ్దానము లేదని వాక్యములలోనికి ఉన్న సామీప్య దృష్టి తెలియజేస్తుంది. నీతిమంతుడైన యోబు శ్రమపడెను. పరిపూర్ణ మనుష్యుడైన యేసు సిలువ వేయబడితే, ప్రారంభ క్రైస్తవులు హతమార్చబడితే, హింస వెంబడి క్రీస్తును అనుసరించుటలోని అశీర్వాదములు ఉన్నట్లైతే, (మార్కు 10:29-31), సమస్యలు మరియు వేదనల నుండి తప్పించుకొనవలెనని ఆశ మనమెందుకు కలిగియున్నాము?

*తన ప్రజల మరియు ఇతరుల మధ్య దేవుడు వ్యత్యాసపరచెను, కానీ అయన అనుగ్రహించు అశీర్వాదములు ఆత్మీయమైనవి.* మనము ఇప్పటి ఇశ్రాయేలీయులము, "ఏర్పరచబడిన వంశము, పరిశుద్ధ జనము, దేవుని యొక్క స్వంత సొత్తునకు ప్రజలు" (1 పేతురు 2:9). రక్షింపబడినవారితో సంఘము కట్టబడియుంటుంది (అపొ. 2:47; 1 కొరింథీ. 12:13; ఎఫెసీ. 5:23 చూడండి). దేవుడు సంఘమును ప్రేమించి మరియు దానికొరకు మరణించెను (ఎఫెసీ. 5:23-25). ఆ ప్రకటనను ఏ ఇతర సమూహము చేయలేరు! నిజానికి, ఈ రోజు దేవుడు "వ్యత్యాసమును చేస్తున్నాడు": ఒకటి సంఘములో ఎందుకనగా అతడు రక్షించుకొనెను, లేదా అతడు సంఘములో లేడు మరియు రక్షింపబడలేదు.

సంఘములో ఉన్నవారికి, సంరక్షణను, శోధనలో సహాయమును, జవాబు కలిగిన ప్రార్థనను, తరచూ క్షమాపణను, మరియు ఇతర అశీర్వాదములను దేవుడు వాగ్దానము చేసెను. మనము కేవలము క్రైస్తవులమైనందున సమస్యలను అనుభవించకుండా దేవుడు మనలను ఉంచడు, కానీ సహాయమునకు మరియు మనలను ఓదార్చుటకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండును. సమస్యల సమయములో నమ్మకమైన అనుచరులను అతడు విడిచిపెట్టడు.

అతని దీవెనలతో పాటు బాధ్యతలు వచ్చును (1 పేతురు 2:9, 10). మనము దీవెనలలో సంతోషించి బాధ్యతలను మరచిపోలేము, లేదా దీవెనలను పొందుట కొనసాగించుటలో ఆశ కలిగి బాధ్యతలను వహించి జీవించుటలో విఫలీకృతము అవ్వకూడదు.

ఐగుప్తు ప్రజలంతా దుఃఖిస్తున్నప్పుడు, ఇశ్రాయేలీయుల మీద "కుక్కయు తన నాలుక ఆడించదు" అను భరోసా ఇచ్చుటలో తన ప్రజలకు తాను ఇచ్చు కాపుదలను దేవుడు వర్ణించెను. అదే విధమైన వాగ్దానము మీద క్రైస్తవులు ఆధారపడవచ్చును: నిత్యత్వమంతటా - పరలోకమునకు వెలుపల, గొప్ప అగాధము అంతటా - విలపించుటయు మరియు పండ్లు కొరుకుటయు ఉండును. పరలోక పట్టణము యొక్క లోపల, ఏదేమైనా "మరణము ఇక ఉండదు; దుఃఖమైనను, ఏడ్పైనను, వేదనైనను ఇక ఉండదు" (ప్రకటన 21:4). లోపల ఉన్నవారి యొక్క శాంతిని భంగపరచుటకు భయము కలిగించే కుక్కయు మొరగదు. నీవు సంఘములో ఉన్నట్లైతే, ఆ పట్టణమే నీ అంతము.

### ఫరో: ఒక ఆత్మ యొక్క క్షీణత (11:9, 10)

Warren W. Wiersbe, తెగుళ్ల మీద ఒక అధ్యాయములో, ఫరో యొక్క "నైతిక మరియు ఆధ్యాత్మిక క్షీణత" మీద దృష్టిపెట్టాడు. అతడు చివరి ఏడు తెగుళ్ల మీద ఫరో యొక్క స్పంధనపై దృష్టిపెట్టాడు: (1) "బేరమాడుట" (8:20-32); (2) "వ్యతిరేకించుట" (9:1-12); (3) "మోసగించుట" (9:13-35); (4) "వేడుకొనుట" (10:1-20); మరియు (5) "భయపెట్టుట" (10:21-29). తరువాత అతడు చెప్పెను,

> ఫరో యొక్క హృదయము కఠినపరచుకోవడము అనునది మనకందరికీ ఒక హెచ్చరిక. ఒకవేళ పాపపు మానవ హృదయము దేవుని యొక్క వాక్యమునకు విశ్వాసము ద్వారా స్పందించనియెడల, అది దేవుని కృప ద్వారా రూపాంతరము చెందదు (యెహె. 36:26-27; హెబ్రీ. 8:7-13). దానికి బదులుగా అది కఠినపరచబడి కఠినపరచబడి ఇక దేవుని యొక్క సత్యాన్ని నిరోధిస్తుంది.[13]

మనము దేవుడు మనకు చెప్పిన దానిని అనుసరించాలి (హెబ్రీ. 3:7, 8; 10:31).

---

సూచనలు

[1]James Burton Coffman, *Commentary on Exodus, The Second Book of Moses* (Abilene, Tex.: ACU Press, 1985), 130; W. H. Gispen, *Exodus*, trans. Ed van der Maas, Bible Student's Commentary (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1982), 111. [2]See Walter C. Kaiser, Jr., "Exodus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers* (Grand Rapids, Mich.: Zondervan, 1990), 369. [3]Umberto Cassuto, *A Commentary on the Book of Exodus*, trans. Israel Abrahams (Jerusalem: Magnes Press, 1997), 131-32. [4]A summary of theories concerning the "theft" of the Egyptians' valuables is given in John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 (Waco, Tex.: Word Books, 1987), 148. [5]This idea is implied in R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 102. [6]J. Philip Hyatt, *Exodus*, The New Century Bible Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1971), 130. [7]Nahum M. Sarna, *Exploring Exodus: The Origins of Biblical Israel* (New York: Schocken Books, 1996), 94. [8]Carl G. Rasmussen, "Mill; Millstone," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 3:355. See the picture of an Egyptian model dated to the Old Kingdom (c. 2700-2200 B.C.) in James B. Pritchard, *The Ancient Near East in Pictures Relating to the Old Testament* (Princeton, N.J.: Princeton University Press, 1954), 46 (no. 149). [9]Cole, 103. [10]Durham, 149.

[11]Wilbur Fields, *Exploring Exodus*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1976), 231. [12]11:4, 8లో నాలుగు సార్లు "బయటకు వెళ్లుట" అను అదే హెబ్రీ పదము יָצָא (*yatsa'*) ఉపయోగించబడెను. 10:28లో "పొమ్ము" అను మాటకు הָלַךְ (*halak*)

అను వేరొక పదము ఉపయోగించబడెను. [13]Warren W. Wiersbe, *Be Delivered* (Colorado Springs, Colo.: Victor, 1998), 35-47.